RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | సోమవారం | 03.06.2024

సంపుటి : 1 | సంచిక : 328 | పేజీలు : 4 | వెల : 5/-

# ప్రభాత సూర్యుడు వరుస కథనాలతో ఇరిగేషన్ శాఖ ఆగమాగం

♦ రుద్రారం అక్రమ కట్టడాలను నిలిపివేసిన ఏఈ చక్రవర్తి



దారికి అడ్డంగా కర్రలను నాటిస్తున్న ఇరిగేషన్ అధికారులు

సంగా రెడ్డి – ప్రభాత సూర్యుడు

పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 723/2 లోని గొలుసు కట్టు కాలువ వాగును కబ్జా చేసి ఇరిగేషన్ శాఖ నుండి ఎటువంటి ఎన్ ఓ సి అనుమతులు లేకుండా భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రభాత సూర్యుడు దినపత్రిక వరస కథనాలతో వెలుగులోకి తీసుకొచ్చిన విషయం విధితమే గత శనివారం ప్రజా సంఘాలు, రుద్రారం రైతులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన తర్వాత నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిన ఇరిగేషన్ శాఖ అధికారుల్లో చలనం వచ్చింది. ఆదివారం అక్రమ కట్టడాలను పరిశీలించి నిర్మాణ పనులను నిలిపివేశారు. రుద్రారం లో కబ్జాకు గురి అయిన వాగును మరియు జరుగుతున్న అక్రమ కట్టడాలను ఆగమేగాల మీద ఆగంమాగం అవుతూ నీటిపారుదల శాఖ అధికారులు కలియ తిరిగి నిర్మాణాలను పరిశీలించారు. ప్రాజెక్ట్ ఇన్చార్జి చంద్రశేఖర్ ను పిలిచి ఘాటుగా మందలించి ఎట్టి పరిస్థితులలో నిర్మాణాలు జరగవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ ఏఈ చక్రవర్తి ప్రభాత సూర్యుడు ప్రతినిధితో మాట్లాడుతూ.. తమకు ఎన్నికల కౌంటింగ్ విధులు ఉన్నందున 6వ తేదిన సంపూర్తిగా పరిశీలించి కబ్జాకు గురి అయిన కాలువ నుండి వర్షపు వరద నీరును వెళ్ళేటట్లు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇరిగేషన్ శాఖ అధికారులు, అదే శాఖలో విధులు నిర్వహించిన విశ్రాంత ఉద్యోగి మాణిక్ రావును తోడుగా తెచ్చుకుని అందరూ కలిసి అక్రమ నిర్మాణ పనులను, కబ్జాకు గురి అయిన కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఇన్చార్జ్ చంద్రశేఖర్ ను మందలించి ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు జరగకూడదని, 6 వ తేదీ వరకు ఇక్కడ ఎవరు ఉండకూడదని హెచ్చరించారు. నిర్మాణ పనులు, వాహనాల రాకపోకలు జరగకుండా దారికి అడ్డంగా కర్రలను నాటించారు. కర్రలు తొలగించి పనులు చేపడితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. తమకు ఎన్నికల కౌంటింగ్ డ్యూటీలు ఉన్నాయి కాబట్టి ఆరవ తేదీన ఇతర ఉన్నతాధికారులతో వచ్చి అక్రమ నిర్మాణ కట్టడాలపై చర్య తీసుకుంటామని అన్నారు. అలాగే కబ్జాకు గురి అయిన వరుద కాల్వ సంగతి కూడా ఆ రోజే తేల్చేస్తామని అన్నారు. జాతీయ రహదారి వరద కాలువను ఆనుకొని ఉన్న పెట్రోల్ బంకు సంగతి ఏమిటి అని ప్రశ్నించగా, ఆ విషయం కూడా కచ్చితంగా పరిశీలిస్తామని వరద కాలువకు అడ్డంగా ఉంటే పెట్రోల్ బంకు సైతం తొలగిస్తామని అన్నారు. ప్రభాత సూర్యుడు వరస కథనాలలో ఇరిగేషన్ శాఖ అధికారులు భారీ కబ్జాల కట్టడాల వెనక పెద్ద ఎత్తున ముడుపులు అందినట్లు విమర్శల నేపథ్యలో, అందుకే యదేచ్చగా భారీ నిర్మాణం జరుగుతుందని ప్రభాత సూర్యుడు సందేహించి పదేపదే చెప్తూ వచ్చింది. ఇక్కడే ఇప్పుడే ఇరిగేషన్ శాఖ అధికారులు "శీల పరీక్ష" చేసుకోవలసిన అవసరం ఉందని భావిస్తోంది. అక్రమ నిర్మాణాల వెనక సన్న కారు రైతులు భారీగా నష్టపోతున్నారని వరద నీరు తిరిగి వచ్చి చేతికి వచ్చిన తమ పంట పొలాలను ముంచేయనున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు రైతుల పక్షాన ఉండి తరతరాలకు సాగునీరు తాగు నీరు అందించే నాళాలను కాపాడి భావి తరాలకు బాసటగా ఇరిగేషన్ శాఖ నిలబడాలని ప్రభాత సూర్యుడు ప్రభలంగా ఇరిగేషన్ శాఖ అధికారులను మరొక్కసారి ప్రజల పక్షాన రైతుల పక్షాన కోరుకున్నది.



**వాహనాల రాకపోకలు జరగకుండా అడ్డంగా కర్రలు నాటిన అధికారులు**